క్లుప్తంగా

సందడిగా స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మీర్‌పేట: మీర్‌పేట నారాయణ ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం స్నాతకోత్సవం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ఈ కిడ్స్ పీ1, పీ2తో పాటు ఈ ఛాంప్స్ 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబ్జీ, ఉపాధ్యాయులు ధరణి, ధనలక్ష్మి, ప్రియాంక, వాణి, ఏఓ మాధవి, ఏడీ రాజేందర్ పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం



అనాథ శరణాలయంలో పిల్లలకు భోజనం వడ్డిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కందుకూరు: మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం హయత్‌నగర్‌లోని సుధీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనాథ శరణాలయంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు. అనాథలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ బొక్క భూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకూరి ప్రశాంత్‌కుమార్, నాయకులు బూసరమోని మల్లేశ్, ఏ.మహేందర్, మస్తాన్, ముకేశ్, ఢిల్లీ వెంకటేశ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, దయ్యాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని హైతాబాద్ మాజీ సర్పంచ్ కావలి మల్లేశ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రామాలయానికి అదే గ్రామానికి చెందిన శ్రీరామ్ రాఘవేందర్‌గుప్తా రూ.50వేల నగదును విరాళంగా గౌడ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాలయం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మట్ట నారాయణగౌడ్, కొండ రాజుగౌడ్, మట్ట శేఖర్‌గౌడ్, నరేశ్‌గౌడ్, కొండ సురేష్‌గౌడ్, ఎంజమూరి సత్యనారాయణగౌడ్, కందికొండ వెంకటేశ్‌గౌడ్, నరేశ్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

బడుగుల అభ్యున్నతే లక్ష్యం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్‌గుప్తా

షాద్‌నగర్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమని జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కందివనం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రధాని మోదీ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా నిరుపేదల అభ్యున్నతికి కేంద్రం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. పల్లెల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు తమ సత్తా చాటి గ్రామస్థాయిలో పార్టీ జెండాను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

షాద్‌నగర్: ప్లాట్ల క్రమబద్ధీకరణ ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం పెంచినందుకుగాను గురువారం పట్టణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, సభ్యులు అజ్మత్, ఖాలేద్, దాస రమేశ్, శ్రీనివాస్‌చారి, శ్రీను, రఘు, దర్శన్, యాదగిరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులకు 'గడ్డు'కాలం

- ఎనిమిది నెలలుగా అందని గుడ్ల బిల్లులు
- మూణ్నెళ్లుగా రాని గౌరవ వేతనం
- అయినా కొనసాగుతున్న మధ్యాహ్న భోజనం
- కష్టాల్లో ఏజెన్సీలు



రావిర్యాల జెడ్పీహెచ్ఎస్‌లో వంట చేస్తున్న నిర్వాహకులు

తుక్కుగూడ: ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందజేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. నిర్వాహకులకు మాత్రం బిల్లులు చెల్లించడం లేదు. అయినప్పటికీ.. ఏజెన్సీలు సర్కారు లక్ష్యానికి ఆటంకం కలగకుండా.. విద్యార్థులకు భోజనం వండిపెడుతున్నారు. ఎనిమిది నెలలుగా కోడిగుడ్ల బిల్లులు, మూడ నెలలుగా వేతనాలు రాక.. కష్టాల్లో ఉన్నామని ఏజెన్సీలు పేర్కొంటున్నాయి.

వేధిస్తున్న ఆర్థిక సమస్యలు

మహేశ్వరం మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాల్లో 8,580 మంది బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీలు మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారు. వారంలో పప్పు దినుసులు, కూరగాయలతో పాటు, మూడు రోజులు కోడిగుడ్లను అందిస్తున్నారు. కూరగాయలతో పాటు, ఒక్కో గుడ్డుకు రూ.7 చెల్లించి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా కోడిగుడ్ల బిల్లులు రాక పోవడంతో నిర్వాహకులు ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నారు. మూడు నెలలు (జనవరి, ఫిబ్రవరి, మార్చి)గా రూ.2 వేలు గౌరవ వేతనం అందడం ఏజెన్సీలు పేర్కొంటున్నాయి..

ఇబ్బందిగా ఉంది

ఎనిమిది నెలలుగా కోడిగుడ్ల బిల్లు, మూడు నెలలుగా మాకు వేతనాలు రావడం లేదు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. పెరిగిన ధరలతో మెనూ పాటిస్తున్నాం.

– రాణి, నిర్వాహకురాలు, రావిర్యాల

బిల్లులు ఎస్టీఓకు పంపాం

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు, ఇతర బిల్లులను సకాలంలో ఎస్టీఓకు అందజేశాం. అక్కడే ఆగిపోయి ఉంటాయి. మా వద్ద ఎలాంటి పెండింగులు లేవు. – కస్నా నాయక్, ఎంఈఓ, మహేశ్వరం

పెంచిన ఫీజులపై నిరసన



కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

బడంగ్‌పేట్: పెంచిన ఫీజులను నిరసిస్తూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం తీరును వ్యతిరేకిస్తూ గురువారం ఆందోళన వ్యక్తంచేశారు. ఇంటెన్‌షిప్, ప్లేస్‌మెంట్ తీసుకురావడంలో నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తమ జీవితాలతో ఆటలాడుతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమస్యలు పట్టించుకోకుండా అన్ని రకాల ఫీజులు పెంచి, విద్యకు దూరం చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. నాణ్యమైన విద్యనందించకుండా, కేవలం ఫీజుల పెంపుపైనే దృష్టి పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాసిన పరీక్షల్లో కావాలనే ఫెయిల్ చేసి, రీవాల్యుయేషన్ పేరుతో ఫీజులు వసూలు చేస్తుందని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ధర్నా ఆగదని స్పష్టం చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం సమస్యలు పరిష్కరిస్తామని హామీనివ్వడంతో ధర్నా విరమించారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ

జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

మహేశ్వరం: కేంద్రంలో బీజేపీ ప్రజల మధ్య మత, కుల విద్వేషాలు రెచ్చగొట్టి ఘర్షణలు సృష్టిస్తోందని జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. రాజ్యాంగ విలువలను కాలగర్భంలో కలిపేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. పార్లమెంట్ వేదికగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్‌తోనే దేశంలో దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణానాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు యాచారం జంగయ్య, శివగంగ ఆలయ చైర్మన్ అల్లె కుమార్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెండ్యాల బాల్‌రాజ్, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్ పలువురు పాల్గొన్నారు.

కులమతాలను వాడుకుంటున్న ప్రభుత్వాలు

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

మొయినాబాద్: ప్రస్తుత పాలకులు అధికారం కోసం కులమతాలను వాడుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి ఆరోపించారు. మార్చి 23 భగత్‌సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 అంబేడ్కర్ జయంతి వరకు సీపీఐ చేపడుతున్న రాజకీయ ప్రచారాన్ని గురువారం ఆ పార్టీ నాయకులు మొయినాబాద్‌లో నిర్వహించారడ్మీ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులు నాడు దేశ స్వాతంత్ర్యం కోసం కులమతాలకు అతీతంగా ప్రాణత్యాగం చేశారన్నారు. కానీ నేటి పాలకులు అధికారం కోసం కులమతాలను రెచ్చగొట్టి యువతలోని ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మహిళా నాయకురాలు మంజుల, నాయకులు పాల్గొన్నారు.

ఉరుములు, మెరుపులతో వర్షం

చల్లబడిన వాతావరణం

మొయినాబాద్‌రూరల్: ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు దాదాపు గంటన్నరసేపు ఈదురుగాలులతో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. ప్రజలకు ఉక్కపోత నుంచి ఉపశమనం లభించింది.

చేవెళ్లలో ఈదురుగాలులతో..

చేవెళ్ల: మండలంలో సాయంత్రం సమయంలో ఈదురుగాలులతో వర్షం కురిసింది. వాతవారణం పూర్తిగా మారిపోయి భారీగా గాలులు వీయటంతో వ్యవసాయ పొలాల వద్ద చెట్లు విరిగిపడ్డాయి. మండలంలోని పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడి వైర్లు తెగిపోయాయి. దీంతో గంటల తరబడి విద్యుత్ అంతరాయ ఏర్పడింది. అదేవిధంగా చేవెళ్లలో వారంతపు సంత నిర్వహణలో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

వడగండ్ల వర్షం

షాబాద్: మండలంలో గురువారం మధ్యాహ్నం వడగండ్ల వర్షం కురిసింది. దీంతో 3 గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి ఎండ ఉండి వర్షం పడడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.



అమ్మాపూర్‌లో కురుస్తున్న వర్షం



షాబాద్‌లో కురుస్తున్న వర్షం

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగయ్య



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కొందుర్గు: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దుల జంగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత బీజేపీ పాలకులు అధికారం కోసం కుల, మతాలను వాడుకుంటూ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని విమర్శించారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

చేవెళ్ల: కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను పెద్దఎత్తున విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేశ్ అన్నారు. చేవెళ్లలో గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన మహనీయుడు జార్జిరెడ్డి అని గుర్తు చేశారు. ఆయన 53వ అమరత్వాన్ని స్మరించుకుంటూ ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించే వర్ధంతి సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మత విద్వేషాలకు బీజేపీ పునాది



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

కందుకూరు: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రోగ్రామ్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని తిమ్మాపూర్, సరస్వతిగూడ, అగర్‌మియాగూడ, జబ్బార్‌గూడల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, పార్టీ మండల ఇన్‌చార్జి పెంటారెడ్డి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొడప్ప వెంకటేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎండీ అఫ్జల్‌బేగ్, హన్మంత్‌రెడ్డి, సరికొండ జగన్, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, మంద సాయిలు, సయ్యద్ అజీజ్, ఎండీ సులేమాన్, దంతోజు నర్సింహాచారి, డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, అండేకార్ సురేందర్, నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర తగ్గించకపోతే ఉద్యమిస్తాం

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మీర్‌పేట: పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సీపీఎం పార్టీ బాలాపూర్ మండల నాయకుడు యాదయ్యచారి డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలను తగ్గించాలని గురువారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి బాలాపూర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాల ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు సతమతమవుతుంటే, తాజాగా గ్యాస్ ధర పెంపుతో సామాన్యులపై మరింత భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తోందని ఆరోపించారు. గ్యాస్ ధరలు తగ్గించకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని యాదయ్యచారి హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి బాబు, శేఖర్‌యాదవ్, ధనుంజయ, సత్యం, సురేశ్, ఆంజనేయులు, అమ్ములు, లక్ష్మి, అలివేలు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గానికి నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారులు

మహేశ్వరం: మహేశ్వరం కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది ఎల్.హరికిషన్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ ఎన్నికలను ఎన్నికల అధికారులు శ్రీనివాస్, అశోక్‌గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎ.శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా సుభాష్ చంద్రారెడ్డి, శివకుమార్, జాయింట్ సెక్రటరీగా ఎస్.మురళీగౌడ్, కోశాధికారిగా రాజేశ్‌గౌడ్, లైబ్రరీ సెక్రటరీగా ఎండి.నసీపాషా, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎం.శ్రీకాంత్, కార్యవర్గ సభ్యుడిగా ఎ.వేనేందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు హరికిషన్‌గౌడ్ మాట్లాడుతూ.. కోర్టు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. న్యాయవాదుల కృషితో మహేశ్వరంలో సీనియర్ సివిల్ కోర్టు సాధించామని, ప్రస్తుతం కోర్టు ప్రాంగణంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మహేశ్వరంలో జిల్లా కోర్టును తీసుకొచ్చేందుకు న్యాయవాదులందరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ఇంటింటికీ చేరవేయాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్



మాట్లాడుతున్న నందకిషోర్

మీర్‌పేట: గత పదేళ్లలో కేంద్రం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను బూత్‌స్థాయిలో ప్రతీ ఇంటికి చేరవేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ సూచించారు. గురువారం మీర్‌పేటలో క్రియాశీలక సభ్యత్వం చేసిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అమలు కానీ ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడూ ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కిందిస్థాయి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అధ్యక్షులు భిక్షపతిచారి, ముఖేశ్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు పెండ్యాల నర్సింహ, కీసర గోవర్ధన్‌రెడ్డి, సోమేశ్వర్, కరుణానిధి, లతశ్రీ, భీంరాజ్, గౌరిశంకర్, ప్రవీణ్, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, గడ్డం జగన్, రాఘవేందర్, సిద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి



షాద్‌నగర్: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సంధ్యారాణి

షాద్‌నగర్: పోషకాహారంతోనే ప్రతీ ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం సెక్టార్ పరిధిలోని విఠ్యాల అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె తల్లిపాల విశిష్టత, పోషకాహారంపై మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో పాలు, పండ్లు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందిస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, శంకరమ్మ, ఆశకార్యకర్త పద్మ, ఆయాలు, గర్భిణులు, బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

విధిగా పోషకాహారం తీసుకోవాలి

కొత్తూరు: గర్భిణులు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవతి సూచించారు. మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గురువారం నిర్వహించిన పోషణ పక్షోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పోషకాహార లోపంతో రక్తహీనత, ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా పోషకాహారాన్ని తీసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరిత, అంగన్‌వాడీలు రజనీ, సుజాత, ఆశవర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: పోషకాహారం పంపిణీ చేస్తున్న సూపర్‌వైజర్ రేవతి, అంగన్‌వాడీలు

గర్భిణులు తప్పనిసరిగా పోషకాహారాలు తీసుకోవాలి

కేశంపేట: గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారాన్ని తీసుకుంటే బిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుతారని ఐసీడీఎస్ కేశంపేట సెక్టార్ సూపర్‌వైజర్ దివ్యసింగ్ అన్నారు. మండల పరిధిలోని కేశంపేట సెక్టార్‌లోని దేవునిగుడితండా, కొత్తపేట సెక్టార్‌లోని సంగెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ కేశంపేట, కొత్తపేట సెక్టార్ సూపర్‌వైజర్లు శమంత, దివ్యసింగ్ పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు శశికళ, శివలీల, సువర్ణ, ఆశ కార్యకర్త అరుణ తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట: సంగెంలో..